## 272వ అధ్యాయం

# ٢٧٢ - بَابُ النَّهْيِ عَنْ سُوءِ الظَّنِّ بِالْمُسْلِمِينَ مِنْ غَيْرِ ضَرُورَةٍ

# అనవసరంగా ముస్లింల గురించి దురనుమానాలు పెట్టుకోరాదు

قَالَ اللهُ تَعَالَى: ﴿يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ ٱجْتَنِبُوا۟ كَثِيرًا مِّنَ ٱلظَّنِّ إِنَّ بَعْضَ ٱلظَّنِّ إِثْمٌ﴾ [الحجرات: ١٢].

దివ్యఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "విశ్వాసులారా! అతిగా అనుమానించటం మానివేయండి. కొన్ని అనుమానాలు పాపాలు అవుతాయి." *(హుజురాత్:12)*

١٥٧٥- وعنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِيَّاكُمْ وَالظَّنَّ؛ فَإِنَّ الظَّنَّ أَكْذَبُ الحَدِيثِ» متفقٌ عليه.

1575. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మాటల్లోకెల్లా అత్యంత అబద్ధమైన మాట దురనుమానం. కనుక దురనుమానాలకు దూరంగా ఉండండి. *(బుఖారీ-ముస్లిం)*

## ముఖ్యాంశాలు

1) ఈ హదీసు గత అధ్యాయంలో కూడా వచ్చింది. ఇందులో కూడా దురనుమానాల గురించి హెచ్చరించటం జరిగింది. ముఖ్యంగా సజ్జనుల, సంస్కారవంతుల విషయంలో దురనుమానాలు పెట్టుకోరాదని తాకీదు చేయబడింది. ఎందుకంటే దురనుమానమనేది ఒక దారుణమైన అబద్ధం లాంటిది. షరీఅత్‌పరమైన ఆదేశాలు, శిక్షలు నమ్మకం మీదనే ఆధారపడతాయి, కేవలం ఊహలు, అనుమానాల మీద కాదు.

2) ఒక ముస్లింకు సంబంధించి స్పష్టమైన ఆధారమేదీ లేనప్పుడు సాధారణ పరిస్థితుల్లో అతని గురించి సదభిప్రాయంతోనే ఉండాలి.